## జాతకం

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలా వుంటుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరు

గంట పఠించండి. ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసుకోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మంచిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

★★★

# తూర్పు ముఖమున్న ఇల్లు సరికాదు

కుతుందా?

– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉండండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

కొన్ని పరిహారాలు పాటించడం మేలు.

'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః' అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శన మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

★★★

**నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయివేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?**

**– పింగళి శ్రీనివాస్, విజయవాడ**

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమారుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

**పరిహారాలు...**

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయువ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషాలు ఉంటే చూసుకోండి. వేలుకి 'ముత్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వేలుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్యరాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

★★★

**నా పుట్టిన తేది సరిగా తెలియదు. నేను 1996లో ఎంసీఏ పూర్తి చేశాను. ఇప్పటికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ శాలరీకి పనిచేస్తున్నాను. నాకు పర్మినెంట్ ఉద్యోగం ఎప్పుడు లభిస్తుంది.**



**– జి.రామ్మోహన్**

లేని వారికి దాన వ ు ఇస్తున్నట్లుగా భావన చేయండి. వీలైతే పంచదార, బియ్యం పిండి కలిపి ఇంట్లో ఎక్కడన్నా కనీసం కొన్ని రోజులు చీమలకు ఆహారపదార్థంగా అందించండి.

'శ్రీరాజమాతంగ్యైనమః' మంత్రాన్ని ప్రతి రోజు కనీసం

**మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది?**

**– వెంకట్, ఏలూరు**

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తున్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహారాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది.

తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడిచేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

★★★

**నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.**

**– మద్దినేని అంకమ్మ చౌదరి**

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమయంలో తీవ్ర ఆటం కాలున్నాయి.

చివరి క్షణంలో ఆశాభంగాలు వస్తున్నా యి. కొన్ని పరిహారాలు పాటించండి. ప్రతి గురువారం, శనివారం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబందించి 'నువ్వులు' దానం. రత్నా లు ధరించనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు.

ఆరు వారాల పాటు ప్రతి గురువారం ఆవుకి అరటిపండు పెట్టండి.

■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ........................

పుట్టిన వూరు (మండలం) : ..............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీ హిల్స్, హైదరాబాద్–33, ఫ్యాక్స్: 040 2360 0024

sunday@suryaa.com

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 15-03-2015 నుండి 21-03-2015 రాశిఫలం



**మేషం: Aries** ( అశ్విని, భరణి, కృత్తిక – 1) వృత్తిలో అభివృద్ధి కోసం నిపుణులను కలుసుకుంటారు. వారి నుండి కొంత విలువైన సమాచారం సేకరిస్తారు. విద్యార్థులు ఉన్నతి విద్య కోసం చేసే విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. దగ్గరి బంధువుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటారు. మీరు నమ్మిన కొంతమంది వ్యక్తులు మీ రహస్యాలను ఇతరులకు చేరవేస్తారు. మీ తొందరపాటు స్వభావం వలన మిత్రులు దూరం అవుతారు.



**వృషభం: Taurus** (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2):కొత్త విషయాలు తెలుసుకుంటారు. అనుకోని ధనలాభం కలుగుతుంది. కళారంగంలో ఉన్నవారికి గుర్తింపు లభిస్తుంది. మీ పిల్లల యొక్క ఉన్నత విద్య కొరకు ఏర్పాట్లు చేస్తారు. గతంలో మీరు ఇచ్చిన ధనం వడ్డీతో సహా తిరిగి వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు మంచి ఉద్యోగం లభిస్తుంది. వ్యక్తిగత హోదా పెరుగుతుంది. వృత్తిరీత్యా అధికారులను కలుసుకుంటారు.




**మిథునం: Gemini** (మృగశిర –3,4, వృత్తిలో ఏర్పడుతున్న అడ్డంకులు తొలగుతాయి. మీ విరోధులు మిత్రులుగా మారి మీ అభివృద్ధికి సహకరిస్తారు. భగవంతుని పై నమ్మకం పెరుగుతుంది. నరాలకు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. గురు సమానులైన వ్యక్తులు మీ గృహాన్ని సందర్శిస్తారు. స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి.



**కర్కాటకం: Cancer**(పునర్వసు –4,) వృత్తిలో గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక సమస్యలు పరిష్కరించబడతాయి. విద్యార్థులు ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయు సంబంధ రోగాలు వస్తాయి. తల్లిగారి తరుపు నుండి ఆర్థిక సహకారం లభిస్తుంది. అధికారంలో ఉన్నటువంటి స్త్రీతో విబేధాలు వస్తాయి. భార్యతో ఎడబాటు వస్తుంది.



**సింహం: Leo** (ముఖ, పుబ్బ, ఉత్తర –1): మిత్రుల సహకారంతో ఆర్థిక సమస్యలు పరిష్కరించబడతాయి. మీ కుటుంబంలో ఒకరికి విదేశీ అవకాశాలు వస్తాయి. వృత్తిలో అభివృద్ధికి గురువుల యొక్క సహకారం లభిస్తుంది. ఆద్యాత్మిక కేంద్రాలు సందర్శిస్తారు. వృత్తిరీత్యా అధికారుల నుండి ఒత్తిడి వస్తుంది. స్త్రీలతో విరోధాలు వస్తాయి.



**కన్య: Virgo** ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2): ఆర్థిక పరిస్థితిలో కొంత మార్పు వస్తుంది. వృత్తిరీత్యా కొంతమంది చెడ్డవ్యక్తులు మీ యొక్క మంచితనాన్ని, తెలివితేటలను ఉపయోగించుకుంటారు. మీకు సంబంధం లేని విషయాల్లో కలుగజేసుకోవద్దు. విద్యార్థులు విద్యపై శ్రద్ధ తగ్గి ఇతర విషయాల్లో శ్రద్ధ వహిస్తారు. చెడ్డ వ్యక్తులతో కలిసి భవిష్యత్తు పాడుచేసుకునే అవకాశం ఉన్నది.



**తుల: Libra** (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3):మిత్రుల సహకారం లభిస్తుంది. వ్యాపార అభివృద్ధికి మీరు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశంలో ఉన్నటువంటి మిత్రుల నుండి సంపూర్ణ సహకారం లభిస్తుంది. గృహం లేదా ఉన్నవూరు నుండి మార్పు కోరుకునే వారి ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ అవకాశాలు వస్తాయి.



**వృశ్చికం: Scorpio** (విశాఖ –4 వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది. చాలాకాలంగా రావలసిన ధనం చేతికి అందుతుంది. ఆర్థిక సమస్యలు పరిష్కరించబడతాయి. చెడు వార్తలు వినాల్సివస్తుంది. ఒక ముఖ్యమైన పని వాయిదాపడుతుంది. భార్యకు ఉద్యోగ అవకాశం వస్తుంది. స్త్రీల నుండి అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): త్వరలో జరుపవలసిన శుభకార్యాల గురించి తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. అధికారంలో ఉన్నటువంటి మిత్రుల సహాయంతో అనుకున్న పనులు పూర్తిచేసుకుంటారు. వృత్తిలో చేయాలనుకున్న మార్పులు వాయిదాపడతాయి. ఎక్కువగా ప్రయాణాలు చేయడం వలన బడలికకు గురవుతారు.



**మకరం: Capricorn** బంధువులు, వైద్యం గురించి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఋణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. స్త్రీల వలన ఇబ్బందులు వస్తాయి. అనవసర ప్రయాణాల వలన ధనం వృథా అవుతుంది. డబ్బు విషయంలో బంధువులతో విరోధాలు వస్తాయి. వాహన ప్రయాణాలు చేయునప్పుడు జాగ్రత్త వహించడం మంచిది.



**కుంభం: Aquarius** దనలాభం ఎక్కువగా ఉన్నది. గుప్త ధనలాభం కలుగుతుంది. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కరించబడతాయి. మిత్రులకు ఉచిత సలహాలు ఇస్తూ సహాయం చేస్తారు. కుటుంబ విషయంలో అశ్రద్ధ వహించడం వలన భార్య నుండి విమర్శలు ఎదుర్కొంటారు. అధికారులకు లంచం ఇచ్చి మీ పనులు పూర్తి చేసుకుంటారు. లివర్ సంబంధిత వ్యాధులు కలుగుతాయి. కోర్టు సమస్యలు పరిష్కరించబడతాయి. రక్షకబటుల వలన ఇబ్బందులు వస్తాయి.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర –4,) అనుకున్న పనులు అన్నీ వాయిదాపడతాయి. నమ్మినవారి వలన మోసపోతారు. మీ సొంత వ్యవహారాల్లో ఇతరుల జోక్యవ వలన అసహనానికి గురవుతారు. మీ మంచితనాన్ని ఎదుటివారు స్వలాభం కోసం ఉపయోగించుకుంటారు. తల్లిగారి ఆరోగ్య విషయంలో ఆందోళన కలుగుతుంది.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmamukhi.com